## నాలుగు నామినేషన్లు దాఖలు

- రిటర్నింగ్ అధికారి మయాంక్ మిట్టల్

మక్తల్ అర్బన్, నవంబర్ 9: మక్తల్ నియోజకవర్గానికి సంబంధించి గురువారం నాలుగు నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి మయాంక్ మిట్టల్ తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మూడు సెట్లు దాఖలు చేయగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకిటి శ్రీహరి తరుపున రామారావు ఒక సెట్, బీఎస్పీ అభ్యర్థి వర్కటం జగన్నాథ్ రెడ్డి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి గవినోళ్ల వెంకట్‌రాంరెడ్డి నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు. శుక్రవారం నామినేషన్ల దాఖలు ప్రక్రి ముగియనుందని తెలిపారు.

## న్యాయసేవలపై అవగాహన ఉండాలి

- జిల్లా జడ్జి శ్రీనివాస్




సదస్సులో మాట్లాడుతున్న జిల్లా జడ్జి శ్రీనివాస్

మక్తల్ అర్బన్, నవంబర్ 9: విద్యార్థులు న్యాయసేవలపై అవగాహన కల్గి ఉండాలని జిల్లా జడ్జి శ్రీనివాస్ అన్నారు. మక్తల్ పట్టణంలోని అయప్ప డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై రెండు లక్షల లోపు ఆదాయం ఉన్న వారికి ఉచిత న్యాయ సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సైబర్ క్రైమ్ తో పాటు వరకట్న వేధింపులు, మహిళా చట్టాలపై అందరికి అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు టి.నాగరాజు, ఉపాధ్యక్షుడు ఎస్.జైపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీరామ్, ఆర్గనైజెయింగ్ సెక్రటరీ రమేశ్, అరుణ, స్వప్న, పృథ్వీరాజ్, శరణప్ప తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

- న్యాయమూర్తి శిరీష




విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న న్యాయమూర్తి శిరీష

ఆత్మకూరు, నవంబర్ 9: విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని ఆత్మకూరు మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి శిరీష అన్నారు. గురువారం పట్టణంలోని శ్రీవాణి ఉన్నత పాఠశాలలో జాతీయ న్యాయసేవా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా వివిధ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నారాయణగౌడ్ సివిల్, క్రిమినల్ చట్టాలపై అవగాహన కల్పించారు. సీనియర్ న్యాయవాది వై.తిప్పారెడ్డి ప్రాథమిక హక్కులపై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ టీ.జే. విశ్వేశ్వర్ న్యాయమూర్తి శిరీష, బార్‌అసోసియేషన్ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో న్యాయవాదులు అశోక్ కుమార్, జి.కే. రాములు, ముక్తేశ్వర్, శంకరలింగం, సాయి, వినోద్, ప్రిన్సిపాల్ గంగాధర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

ఊట్కూర్, నవంబర్ 9: మండల కేంద్రంతో పాటు సంస్థాపూర్ చెక్ పోస్టుల వద్ద గురువారం ఎస్ ఎస్‌టీ టీం–2, ఇరిగేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణ ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని, నింబధన లను అతిక్రమించే వారిపై కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చ రించారు. కార్యక్రమంలో కాని స్టేబుళ్లు రామాంజనేయులు, విజయ్‌నాయక్, చెన్నరాయుడులు పాల్గొన్నారు.

# రేవంత్ మాటలు నమ్మే పరిస్థితిలో లేరు

- నమ్మి ఓటేస్తే కష్టాలు తప్పవు
- తెలంగాణ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం
- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్ టౌన్, నవంబర్ 9: తెలంగాణ ప్రజలు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాటలు నమ్మే పరిస్థితిలో లేరని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం నామినేషన్ దాఖలు చేసిన అనంతరం తన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రజలను మో సం చేసేందుకు కల్లబొల్లి మాటలు చెబుతూ జిమ్మిక్కులు చేస్తున్నారని అన్నారు. పక్క రాష్ట్రం కర్ణాటకలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను అక్కడి ప్రజలు నమ్మి అధికారం కట్టబెడితే నాలుగు నెలల్లోనే వారు ముప్పు తిప్పలు పడుతు న్నారన్నారు. అవే గ్యారంటీలను తెలంగాణలో అమలు చేస్తామని హామీలిస్తున్నారన్నారు. ఆరు గ్యారెంటీలను నమ్మి ఓటేస్తే తెలంగాణ ప్రజలకు సైతం కర్ణాటక ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు తప్పవన్నారు. ఆంధ్ర వలస పాలకుల చేతుల్లో అన్యాయానికి గురైన తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకలను అమలు చేసి పదేండ్లలో ఎంతో అభివృద్ధి చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే అది బీఆర్ఎస్‌తోనే సాధ్యమౌతుందన్నారు. మరిన్ని సంక్షేమ పథకాలు అందాలంటే ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుపై ఓటేసి కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా సభ్యురాలు చిట్టెం సుచరితారెడ్డి, ఎంపీపీ వనజమ్మ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేశ్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మైపాల్‌రెడ్డి, రవికుమార్ యాదవ్, రమేశ్ ముదిరాజ్, ఎల్లారెడ్డి, విజయ్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ఆశిరెడ్డి, అరవింద్, సర్పంచులు దత్తప్ప, ప్రతాపరెడ్డి, సూర్యప్రకాశ్‌రెడ్డి, నాయకులు జయానంద రెడ్డి, రవీందర్ రెడ్డి, చిన్న హనుమంతు, అన్వర్ హుస్సేన్, ఈశ్వర్ యాదవ్, నేతాజీ సాగర్, కృష్ణ, ఆయా మండలాల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

### బీఆర్ఎస్‌లో చేరిక

ఊట్కూర్, నవంబర్ 9: మండలంలోని ఓబ్లాపూర్ గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యకర్తలు గురువారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే చిట్టెం గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదిన్నరేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓట్లు వేయించి తనను తిరిగి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ప్రజల ఆశీర్వాదంతో సీఎం కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్‌కుమార్‌గౌడ్, సర్పంచుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు సూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అరవింద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్‌కు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

ఆత్మకూరు, నవంబర్ 9: మక్తల్ నియోజవకర్గం బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మండలం నుంచి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికు మార్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో పార్టీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ విజయంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని, ప్రతిఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి చిట్టెం రాంమోహన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరా రు. మక్తల్‌కు తరలిన వారిలో ఎంపీపీ బంగారు శ్రీని వాసులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మొగిలి శ్రీధర్‌గౌడ్, పీఏసీసీఎస్ అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి, అనుబంధ కమిటీ, బూత్ కమిటీల ప్రతినిధులు, కౌన్సిలర్లు, యూత్ నాయకుడు రవీంద రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నర్వ నుంచి..

నర్వ, నవంబర్ 9: మండలం నుంచి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ జయరాములు శెట్టి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మక్తల్‌కు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. తరలి వెళ్లిన వారిలో సింగల్ విండో అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు లక్ష్మణ్ వివిధ గ్రామాల నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మాగనూర్ నుంచి..

మాగనూర్, నవంబర్ 9: బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లా రెడ్డి, జెడ్పీటీసీ వెంకటయ్య ఆధ్వర్యంలో మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, చిట్టెం అభిమానులు భారీ సంఖ్యలో మక్తల్‌కు తరలి వెళ్లారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, నాయకులు జయనంద్ రెడ్డి, మధుసూన్‌రెడ్డి, మల్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు , కార్యకర్తలు పాల్గొన్నారు.

### కృష్ణ నుంచి..

కృష్ణ, నవంబర్ 9 : మండలం బీఆర్ఎస్ నా యకులు, కార్యకర్తలు గురువారం మక్తల్‌కు తరలి వెళ్లి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని కలిసి ముందస్తుగా విజయోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యువనాయకులు శివరాజ్ పాటిల్, సిగిల్‌విండో డైరక్టర్లు అశోక్‌గౌడ్, విజయ్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు సంతోశ్, వెంకటేశ్, నాగప్ప, శివప్ప, సురేశ్, తిమ్మప్ప, చెన్నయ్యగౌడ్, శరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓటేయాలి

ఊట్కూర్, నవంబర్ 9: పదేండ్ల కాలంలో నియోజకవర్గానికి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని బీఆర్ఎస్ యువ నాయకుడు, ఎమ్మెల్యే తనయుడు చిట్టెం చాణక్యరెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం మండలంలోని కొల్లూరులో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామానికి బీటీ రోడ్డు, తాగు నీటి సౌకర్యంతో పాటు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. ఎమ్మెల్యేగా రామ్మోహన్‌రెడ్డి, సీఎంగా మూడో సారి కేసీఆర్‌ను గెలిపించుకుంటేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. పార్టీలకతీతంగా కారు గుర్తుకు ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## అభివృద్ధిని చూసి ఆదరించాలి

అమరచింత, నవంబర్ 9: ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని మున్సిపాల్ చైర్‌పర్సన్ మంగమ్మ, మాజీ జెడ్పీటీసీ రాజేందర్‌సింగ్ కోరారు. గురువారం వారు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవాలంటూ మున్సిపాలిటీ పరిధిలోని పోచమ్మ ఆలయంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 2, 3వ వార్డుల్లో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్, పట్టణ అధ్యక్షుడు నర్సింహులుగౌడ్, బీఆర్ఎస్ నాయకులు జింక రవి, చంద్రన్న తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ గెలుపునకు కృషి

ఊట్కూర్, నవంబర్ 9: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామని బీఆర్ఎస్ దివ్యాంగుల విభాగం జిల్లా కన్వీనర్ నాగేశ్‌గౌడ్ అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు దివ్యాంగులను కేవలం ఓటర్లుగానే పరిగణిస్తూ మోసం చేస్తున్నాయని ఆరోపించారు. దివ్యాంగులను సీఎం కేసీఆర్ కన్న బిడ్డల్లా చూసుకుంటున్నారని, ఈనెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గంప గుత్తగా ఓట్లు వేసి అన్ని చోట్ల అభ్యర్థులను గెలిపిస్తామన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో పర్యటించి బీఆర్ఎస్ అభ్యర్థులు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, పట్నం నరేందర్‌రెడ్డిలు భారీ మెజార్టీతో గెలిపించేందుకు దివ్యాంగులను సమాయత్తం చేస్తున్నామని తెలిపారు. సీఎం కేసీఆర్ దివ్యాంగులకు గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు కట్టుకునేందుకు ఐదు శాతం రిజర్వేషన్‌ను అమలు చేశారని, రూ. 6 వేల పెన్షన్ అమలుకు హామీ ఇచ్చారని తెలిపారు. బీఆర్ఎస్ మరోసారి అధికారం చేపట్టడమే లక్ష్యంగా కృషి చేస్తామని తెలిపారు.